క్లుప్తంగా

మహాపడి పూజకు రూ.1.5 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న కోటేశ్వరరావు

రఘునాథపాలెం: ఈనెల 28న మండలంలోని జీకెబంజరలో నిర్వహించనున్న మహాపడి పూజ కార్యక్రమానికి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు రూ.1.5 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వేలాది మంది అయ్యప్ప మాలధారుల సమక్షంలో మహాపడి పూజ, హోమగుండ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని పరికలబోడుతండాలో నిర్వహించనున్న పడిపూజ, హోమ గుండం కార్యక్రమాలకు గ్రామానికి చెందిన తేజావత్ మంగీలాల్ రూ.50 వేలు విరాళంగా అందించారు. దాంతోపాటు గుడి షెడ్డు నిర్మాణానికి రూ.3 వేలు అందించినట్లు తెలిపారు.

కేజీబీవీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపాలెం: మండలకేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ కుక్-1, స్కావెంజర్-1 ఖాళీలు ఉండగా కనీస వయోపరిమితి 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉండాలని, 7వ తరగతి పాస్ కావడంతో పాటు స్థానికులైతే ఈ నెల 24 వరకు తమ దరఖాస్తులను కస్తుర్బాలో అందజేయాలని పేర్కొన్నారు.

24న 'నెలనెలా వెన్నెల'



కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: నెలనెలా వెన్నెల 88వ అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమాన్ని ఈ నెల 24 సాయంత్రం 6 గంటలకు నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్ తెలిపారు. ఖమ్మం కళా పరిషత్, ప్రజా నాట్య మండలి సహకారంతో ఈ కార్యక్రమానికి విచ్చేయమని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను గురువారం నిర్వాహకులు ఆహ్వానించారు. ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి సతీమణి మాలతి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా అమరావతి ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిగురుమేఘం నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. ఏఎస్ కుమార్, నాగబత్తిని రవి, విజేత ఉన్నారు.

పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్‌లో పట్టుబడ్డ వాహనాలను శుక్రవారం వేలం వేయనున్నట్లు సీఐ.కె.జగన్నాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ అశోక్ లేలాండ్ వాహనాలు రెండింటిని వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిఉన్న వారు 50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఉద్యోగాలకు ఎంపిక



విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీలో ఉద్యోగాలకు తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ఏవీవీ.శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, కంపెనీ బాధ్యులు ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవకీ నందన వాసుదేవ
వినోద	లక్కీభాస్కర్
సాయిరాం	మెకానిక్ రాకీ
ఆదిత్య	రాధేకృష్ణ
శ్రీనివాస	అమరన్
సినీ గెలాక్సీ	జీబ్రా

- ఖమ్మం గాంధీచౌక్

సార్ వెళ్లారు.. మిషన్లు ఆగాయి!

కేఎంసీలో పనిచేయని బయోమెట్రిక్ మిషన్లు
- కమిషనర్ ఆదేశించిన పదిరోజులకే పక్కకు
- కావాలనే చేశారని అనుమానాలు



హాజరు నమోదు చేసే బయోమెట్రిక్ మిషన్లను తొలగించిన దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో విధులు నిర్వర్తించే అన్ని విభాగాల హెచ్ఓడీలు, రెగ్యులర్ ఉద్యోగులు, సిబ్బంది ప్రతీరోజు హాజరునమోదు చేసుకోవాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య అక్టోబర్ 19న ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఉదయం 10.30 గంటలకు, విధులు ముగించుకున్న తర్వాత సాయంత్రం 6 గంటలకు బయోమెట్రిక్‌లో హాజరునమోదు చేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత కొన్ని రోజుల పాటు బయోమెట్రిక్ మిషన్లు సక్రమంగానే పని చేయడం, అంతా సమయానికి హాజరు నమోదు చేయడం చేశారు. కానీ కమిషనర్ వ్యక్తిగత సెలవులకు వెళ్లిన తర్వాత మిషన్లు పనిచేయడం ఆగిపోయాయి. మిషన్‌లో హాజరునమోదు అయితేనే వేతనాలు ఇస్తామని ఒక పక్క అధికారులు చెబుతుండగా.. మరో పక్క అవి పని చేయకపోవడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది.

కావాలనే చేశారా..?

కేఎంసీలో రెగ్యులర్ ఉద్యోగులకు ఒకటి, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఒకటి, డీఆర్ఎఫ్ సిబ్బందికి ఒకటి ఇలా మొత్తం మూడు మిషన్లు ఏర్పాటు చేశారు. అయితే కమిషనర్ సెలవులపై వెళ్లగానే మిషన్లు పనిచేయడం ఆగిపోయాయి. ఇందులో ఒక మిషన్‌ను ఉద్యోగులు కావాలనే పాడు చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. మిషన్‌పై గ్లాస్‌ను పగలగొట్టారన్న చర్చ కేఎంసీలో జరుగుతోంది. ప్రతీ రోజూ కార్యాలయానికి వచ్చి హాజరువేయలేక కావాలనే కొంత మంది ఈ పని చేశారన్న విమర్శలు ఉన్నాయి. బయోమెట్రిక్ అయితే రోజు కార్యాలయానికి వచ్చి హాజరువేయాలని, మిషన్లు పనిచేయకుంటే మూడు నాలుగు రోజులకు ఒక సారి వచ్చినా రిజిస్టర్‌లో సంతకాలు చేసుకోవచ్చనే ఈ పని చేశారని తెలుస్తోంది. ఉద్యోగులు సమయ పాలన పాటించేలా ఉత్తర్వులు ఇచ్చి, హాజరు నమోదుకు ప్రత్యేకంగా సమయాన్ని సూచించిన తర్వాత ఈ మిషన్లను పనిచేయకపోవడంపై పలు అనుమానాలు తావిస్తోంది. పని చేయని మిషన్లను సిబ్బంది తీసి లోపల పెట్టినట్లు తెలిసింది.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలుచేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీలను వెంటనే అమలు చేయకుంటే దశలవారి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ ఖాసీం, ప్రకాశ్, లక్ష్మక్క, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, సుబహాన్, జానకి, కిషన్, సంగక్క, ప్రసాద్, ఖాసీంఖాన్, కృష్ణయ్య, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల అనారోగ్యానికి గురైన హమాలీ కార్మికుడు భూమా రామారావుకు కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. సంఘ గౌరవాధ్యక్షుడు వై.విక్రమ్ మాట్లాడుతూ... మార్కెట్‌లో ఏ హమాలీకి ఇబ్బంది వచ్చినా అన్ని రకాలుగా సహకారం ఇవ్వడం కార్మికుల ఐక్యతకు నిదర్శమన్నారు. యూనియర్ అధ్యక్ష, కార్యదర్శులు గొడుగు సైదులు, సీతయ్య, నాయకులు అరిగ బీరప్ప, ఆకుల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బడిసే రామకృష్ణ, శనిగారపు శ్రీను, నరసింహారావు పాల్గొన్నారు.

బ్యాంకులో భద్రతపై ఆరా

నేలకొండపల్లి: మండలంకేంద్రంలోని ఎస్‌బీఐలో భద్రతను కూసుమంచి సీఐ సంజీవ్ పరిశీలించారు. లాకర్ సిస్టం, అలారం, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. బ్యాంక్ మేనేజర్‌తో భద్రత విషయాలపై చర్చించారు. ఎస్సై పి.సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

ఖమ్మం మామిళ్లగూడెం: లగచర్ల రైతులను పరామర్శించడానికి వెళ్తున్న వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం సరైందికాదని టీయూసీఐ ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి జి.రామయ్య అన్నారు. అక్రమ అరెస్టులపై గురువారం ఖమ్మం బైపాస్‌రోడ్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకులు అనుసరిస్తున్న విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. ఇప్పటికైనా గిరిజన రైతుల భూములను వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రమేష్, తిరుపతయ్య, శోభన్, సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన

తిరుమలాయపాలెం: ఖమ్మంలో నిరసన కార్యక్రమానికి వస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలం నుంచి నాయకులు కార్యకర్తలు సంఘీభావ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు బోడ మంచానాయక్, రఘురాం, కృష్ణ బోడ మారు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

నేలకొండపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగం విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని అప్పలనరసింహాపురంలో నెమలిగుట్టను సందర్శించారు. వివిధ రకాల మొక్కలను, వన్య ప్రాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర, జంతుశాస్త్ర విభాగాధిపతులు డాక్టర్ ఎస్.శ్యామ్‌ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్‌కుమార్, గ్రీన్‌వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ అధ్యక్షుడు డి.రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల శ్రమను గుర్తించాలి



క్రీడా సామగ్రి అందజేస్తున్న సభ్యులు

తిరుమలాయపాలెం: తల్లిదండ్రుల శ్రమ విలువను విద్యార్థులు గుర్తించి మంచి ప్రతిభతో ముందుకు సాగాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు లయన్ మదన్ మోహన్ రేపాల తెలిపారు. గురువారం తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ అధ్యక్షుడు పెసర ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో యువత సాధికారతపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. హెచ్ఎం విజయకుమారి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ రిజియనల్ చైర్మన్ పూర్ణచందర్‌రావు, సభ్యులు సుంకు నాగిరెడ్డి, ప్రతిభా రెడ్డి, స్వరూప, నాగమణి, అశోక్ రెడ్డి, పిచ్చయ్య ఉపాధ్యాయులు గంగాప్రసాద్, ధనమూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, గోపమ్మ, శోభన, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం, మాజీ సర్పంచ్‌లు రెంటాల ప్రసాద్, గుడిపుడి రామారావు, మందా బుచ్చిబాబు, నంద్యా, ఉపేందర్, కృష్ణ, రామయ్య, ఉన్నారు.

కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీపై ఉద్యమం

ఖమ్మంరూరల్: రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ అడ్డూఅదుపు లేకుండా సాగుతోందని పీవైఎల్ పాలేరు డివిజన్ కార్యదర్శి ఎం.వెంకటేష్ అన్నారు. మండలంలోని పోలిశెట్టిగూడెంలో పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో గురువారం సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందక ప్రజలు తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని, దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగయ్య, వీరస్వామి, సీతారాములు, నజీర్, మహేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈలను కలిసిన టీజీపీఈఏ ప్రతినిధులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనిట్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఖమ్మం ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎ.సురేందర్, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి హీరాలాల్, ప్రతినిధులు అంజయ్య, ఆనంద్, సంజయ్, కిరణ్, ఖాదర్ బాబా, సుబ్బారావు, నాగార్జున పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్లకు ఇన్‌చార్జ్ ఆర్ఐ బాధ్యతలు

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో సీనియర్ అసిస్టెంట్ల విభాగాలను మారుస్తూ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్టాబ్లిస్‌మెంట్ సీ-1 సెక్షన్ పర్యవేక్షకుడు కె.శ్రీనివాస్‌ను అక్కడ నుంచి రెవెన్యూ విభాగం ఇన్‌చార్జ్ ఆర్ఐగా కేటాయించారు. సీనియర్ అసిస్టెంట్ ఏ.సుధాకర్‌కు రెవెన్యూ విభాగంలో ఇన్‌చార్జ్ ఆర్ఐగా బాధ్యతలు అప్పగించారు. ఇటీవల కొత్తగూడెం నుంచి బదిలీపై కేఎంసీకి వచ్చిన జూనియర్ అసిస్టెంట్ జె.సుజితను అవుట్ సోర్సింగ్ వేజ్ క్లర్క్ బాధ్యతలను అప్పగించారు. మరో జూనియర్ అసిస్టెంట్ ఆదిత్యకు డీజిల్, ఇంధన విభాగం పర్యవేక్షణ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విభాగాలను మార్చనున్నట్లు తెలిసింది. ఖాళీగా ఉంటున్న సిబ్బందికి శానిటేషన్, గార్డెన్స్‌కు కేటాయించనున్నట్లు చర్చ జరుగుతోంది.

త్రిపుర బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విద్యార్థినులు



విద్యార్థినులను అభినందిస్తున్న రమణారావు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని న్యూ ఇరా పాఠశాలకు చెందిన విద్యార్థినులు మన్విత రెడ్డి, భవిష్య వర్ధినికి త్రిపుర బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారని విద్యాసంస్థల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావులు తెలిపారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో విద్యార్థినులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో నిర్వహించిన నృత్య మహోత్సవంలో విద్యార్థులు ప్రతిభ కనబర్చారన్నారు.

'గిరిజన రైతులంటే చిన్నచూపు'

నేలకొండపల్లి: గిరిజన రైతులు అంటే అధికారుల్లో చిన్నచూపు ఉందని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ ఆరోపించారు. మండల కేంద్రంలోని స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తిరుమలాపురంలో 50 ఎకరాలకు సంబంధించిన దారి పంచాయితీపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని, దీంతో రెండేళ్లుగా రైతులు పంటలు సాగు చేయలేదన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలన్నారు.

వనసమారాధనను జయప్రదం చేయండి



ఆహ్వానపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: ఈనెల 24న చెరుకూరి వారి మామిడితోటలో జరిగే యాదవ కార్తీక వనసమారాధనలో అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.మల్లిబాబు అన్నారు. గురువారం మండలంలోని వెంకటగిరిలో వనసమారాధన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, శ్రీహరియాదవ్, లింగయ్య, నర్సింహారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: యాదవ వన సమారాధన కార్యక్రమం కరపత్రాలను గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శ్రీనివాసరావు, మన్నె కృష్ణారావు, గొలుసు రవి, కురాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

15 గ్రామాల్లో సర్వే పూర్తి..



సర్వేను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ గురవయ్య

నేలకొండపల్లి: సమగ్ర కుటుంబ సర్వే మండలంలోని 15 గ్రామాల్లో గురువారం నాటికి వందశాతం పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. సర్వేను తహసీల్దార్ జె.మానిక్‌రావ్, ఎంపీడీఓ ఎం.యర్రయ్య, ఎంపీఓ శివ, ఆర్ఐ ఆలస్యం మధుసూదన్ రావు పర్యవేక్షించారు. ఆకస్మికంగా తనిఖీలు చేసి, సర్వే తీరును పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో మిగతాగ్రామాల్లోనూ వందశాతం పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్‌లో సీసీ డ్రెయినేజీ కాల్వల నిర్మాణ పనులను గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, ఈఈ కృష్ణా లాల్, ఏఈ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నగర మేయర్ పునుకొల్లు నీరజ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఎండి.ఖాదర్‌బాబా, సయ్యద్ మహమూద్, సంపటం నరసింహారావు, ఝాన్సీ, రమేష్, జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

ఈనెల 26న కలెక్టరేట్ ముట్టడి



సమావేశంలో అఖిలపక్ష నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయ కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బైపాస్‌రోడ్డులోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా స్థాయి సమావేశం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2022వ సంవత్సరంలో జరిగిన మహత్తర రైతుపోరాటం వల్లన జరిగిన చర్చల్లో భాగంగా కనీస మద్దతు ధరను ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మూడు వ్యవసాయ నల్లచట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్‌లోను వ్యవసాయ కార్మికుల ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, ఎంకయ్య, తోట రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, రావి శివరామకృష్ణ, ఎండి.పాషా, వెంకటేశ్వరరావు, రామయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, హనుమంతరావు, శ్రీనివాస్, బందెల వెంకయ్య పాల్గొన్నారు.

టీపీసీసీ సమావేశంలో నాయకులు



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: హైద్రాబాద్ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నేలకొండపల్లి: నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై పి.సంతోష్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం వ్యాపారులు, రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు కెమెరాలు అవసరమని, నేరాల పరిష్కారంలో సీసీలు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు ఏటుకూరి రామారావు, బచ్చలకూరి నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, వ్యాపార ప్రతినిధులు మాటూరి సుబ్రహ్మణ్యం, రేగూరి హనుమంతరావు, నంచర్ల దేవీప్రసాద్, చంద్రం, కొత్తా రమేష్, బొనగిరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాక

ఖమ్మంగాంధీచౌక్: ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత శుక్రవారం ఉదయం 9 గంటలకు ఖమ్మం నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి వస్తున్నట్లు ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని చైర్‌పర్సన్‌కు స్వాగతం పలకాలని కోరారు.

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శనలు

తిరుమలాయపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో నిర్వహిస్తున్న కళాప్రదర్శనలు గురువారం మండలంలోని సుబ్లేడు, బచ్చోడు, కొక్కిరేణి గ్రామాల్లో నిర్వహించారు. కళాకారులు చేపలమడుగు కోటేశ్వరరావు, కొమ్ము రమేష్, వెంకటరత్నం, రమణ, బానోతు రవి, మేడ ముత్తయ్య కళా ప్రదర్శనలు నిర్వహించారు.

మార్కెట్ కార్యదర్శికి వినతి

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో షాప్ నిర్వాహకుడు బత్తిని రామారావు మరణంతో ఖాళీ అయిన ఆ షాప్‌ను ఆయన కుమారుడు దిలీప్‌కు అప్పగించాలని కోరుతూ గురువారం కూరగాయల వ్యాపారుల అసోసియేషన్ ప్రతినిధులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.ప్రవీణ్‌కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. సంఘం అధ్యక్షులు తోట రామారావు, కార్యదర్శి అవినాష్, ఉపాధ్యక్షులు రవికుమార్, వెంకన్న, నర్సింహారావు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చెకుముకి'లో ప్రతిభ




ఖమ్మంరూరల్: బహుమతుల అందజేత

ఖమ్మంఅర్బన్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నగరంలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమస్థానం దక్కిందని హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు పాల్గొని కనబర్చారన్నారు.


ఖమ్మంరూరల్: మండల స్థాయిలో గురువారం నాయుడుపేటలో గల బీబీఎం పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో మంగళగూడెం ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్లం మీడియం విద్యార్థులు, మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచాయి. తెలుగు మీడియం విభాగంలో ఎం.వెంకటాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 28న జిల్లా స్థాయికి ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు, రాఘవయ్య, పంజాల. అయిలయ్య, సువర్ణప్రసాద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ జోన్-2లో తమ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గీతాంజలి పాఠశాల యజమాన్యం టీవీ అప్పారావు, టి.పద్మ, టి.అరుణ్‌లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు.

రఘునాథపాలెం: మండలస్థాయి చెకుముకి పోటీల్లో మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర పాఠశాల విద్యార్థులు మండలస్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికై నట్టు ప్రిన్సిపాల్ సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



ఖమ్మంఅర్బన్: బహుమతితో విద్యార్థులు



ఖమ్మం సహకారనగర్: విద్యార్థులను అభినందిస్తున్న గీతాంజలి యాజమాన్యం